
"అబ్బబ్బ! ఈ ముసలమ్మతో నానా అవస్థగా ఉంది. వయస్సు పెరుగుతున్నకొద్దీ తెలివితేటలు తగ్గిపోతున్నాయి." విసుక్కుంది రీట.

"ఏమిటే అంత అవస్థ నీకు? నేనేం చేశానో చెప్పరాదు!" అంది తల్లి అంజమ్మ నిర్వేదంగా.

"నువ్వు నోరు మూసుక్కూర్చోలేవూ! నీతో ఎవరు మాట్లాడారిప్పుడు?"

"అలా అంటావేమిటె రీటా! అమ్మ మాత్రం ఏమందని?" చెల్లెలి విసుగుదలకి ఆశ్చర్యంగా అడిగింది మమత.

"ఒకటి రెండురోజులు చుట్టపు చూపుగా వచ్చిపోయేదానివి. నీకేం తెలుసు ఈవిడతో ఇబ్బందులు, భరించేవాళ్లకు తెలుస్తుంది."




# ఓ కసాయి

## గుడిసేవ మురళీధర్

"ఏంటి రీటా అంత మాటన్నావు? వేళకి కాస్త తిని ఒకచోట కూర్చుంటుంది అమ్మ. ఇందులో నీవు భరించలేనిది ఏమిటి?"

"తిని ఆవిడ మానాన ఆవిడ పడి ఉంటే సరిపోతుందా? చాకిరీ చేయలేక ఛస్తున్నా. బి.పి.అని, కళ్లు తిరుగుతున్నాయని పనులు చేయడం మానేసి ఎప్పుడూ పడుకునే ఉంటోంది. ఇంట్లోవాళ్లు టి.వి. పెట్టుకుంటే తొందరగా కట్టేయమంటుంది. ఈవిడ మందులకి నెలకి వెయ్యి రూపాయలవుతోంది తెలుసా? కళ్లల్లో ద్వేషం వెళ్లగక్కుతూ అంది.

"ఇంత చేస్తే చివరికి మమ్మల్ని సరిగా చూడటం లేదని గోల చేస్తుంది" రమేష్ స్నానం చేసి వస్తూ అన్నాడు.

"ఏమిటిది మరిదిగారూ! మీరు కూడా అలాగే మాట్లాడుతున్నారు? మా చెల్లెలికి కాస్త మాట విసురుతుందని తెలుసుగాని మీరు పెద్దల్ని గౌరవిస్తారని అనుకున్నామే" తెల్లబోయి అంది మమత.

ఆ మాటలకి తేలుకుట్టిన దొంగలాగా అటు ఇటు చూసి పక్కగదిలోకి జారుకున్నాడు రమేష్.

"నీకేమమ్మా! ఆ పల్లెటూర్లో స్వంతమేడ, పొలం, లంక అన్నీ ఉన్నాయి. పైగా మీకు మాలాగా ఖర్చులుండవు. హాయిగా గట్టున కూర్చుని కబుర్లు చెబుతున్నావు. ఈ హైదరాబాద్‌లో అపార్ట్‌మెంట్‌లో అదనంగా ఒక మనిషిని భరించాలంటే ఎంత కష్టమో నీకేం తెలుసు? పైగా అక్కడ నొప్పి, ఇక్కడ నొప్పి అని పిల్లల్ని ఒంటికి మందు రాయమని సతాయిస్తుంది. అమ్మ అయితే అయింది గాని పెద్ద సమస్య అయింది." అంది రీటా నిష్కర్షగా.

మమత మాట్లాడకుండా చెల్లెల్ని ఆశ్చర్యంగా చూస్తుండిపోయింది. ఆమె మనస్సులో గతం లీలగా కదులుతోంది.

"నువ్వు కూడా కన్నకూతురివే కదా. ఆవిడ బాధ్యత నీకు మాత్రం లేదా?" విసురుగా అంది రీటా.

అవాక్కయిపోయింది. కత్తివాటుకు నెత్తురు చుక్క లేదు మమత ముఖంలో. ఈ మాట అనటానికేనా ఈ తతంగమంతా అనిపించింది. ఒక్కక్షణం. ఆమె మెదడంతా బ్లాంక్ అయిపోయింది.

ఏమిటి... ఏమిటి రీటా అంటున్నది? తనను ఎంతో అల్లారుముద్దుగా పెంచిన తల్లి కన్నతల్లి ఈరోజు ఒంట్లో బాగాలేకపోతే భారమయిందని చెబుతుందా? అంటే ఇంతకాలం తల్లిని ఇంట్లో ఉంచింది ప్రేమతో కాదా? చాకిరి చేయించుకోవటానికేనన్న మాట. ఇది ఇంత స్వార్థంగా ఎలా తయారయింది? దీని మాటల్లోనే తెలుస్తోంది- అమ్మ పరిస్థితి ఎంత ఘోరంగా ఉందో! జీవితం సుఖంగా, తృప్తిగా సాగకపోతే అమ్మ ఇక్కడ ఎలా ఉండగలదు? భయపడింది మమత. కన్నీళ్లు తుడుచుకుంటూ ఒక నిర్ణయం తీసుకుంది.

"నీవన్నమాట నిజమే రీటా! అమ్మ బాధ్యత నీకే కాదు నాకూ ఉందని నీవు చెప్పేవరకు గ్రహించలేకపోయిన అజ్ఞానిని. నేను నిజంగా నీ ముందు నా తప్పు ఒప్పుకుంటున్నాను. సరియైన మాట చెప్పావు. అమ్మ విషయంలో నీవు అసలైన కూతురుగా ఉండలేకపోయినా, నా విషయంలో చెల్లెలుగా ప్రవర్తించావు. అమ్మను రేపుదయం మా ఇంటికి తీసుకెళతాను. ఇప్పుడు నీ సమస్య తీరినట్లేగా.

"అమ్మా, మమ్మతా! నీకు మేము ఎంతో అన్యాయం చేశాము. నీకు భారంగా మారగలనా తల్లీ? నాకు కాస్త విషమిచ్చి విముక్తి కలిగించు" అంది తల్లి కన్నీళ్లు తుడుచుకుంటూ.

"అదిగో, చూశావా? నోరు ఎత్తితే చస్తానంటుంది. రెండేళ్లనుంచి ఇదేమాట. అలా ఉత్తమాటలు ఎందుకనాలి అసలు" రీటా చిర్రుబుర్రులాడింది.

"రీటా!" శివంగిలా గర్జించింది మమత.

ఆ అరుపుకి కొద్దిగా బెదిరారు ఇంట్లో వారందరూ.

"నోటికి ఎంత మాట వస్తే అంతమాట అనకు. నీ సమస్య పరిష్కారమైపోయింది. ఇక ఈ టాపిక్ ఆపేద్దాము" సౌమ్యంగా అంది మమత.

భోజనం చేసి వరండాలోకి వచ్చింది మమత. ఈ హైదరాబాద్ నగరం అంతా కాంక్రీట్ అరణ్యం అనుకుంది. వరండాలో స్టూల్‌మీద ఉన్న 'బోన్‌సాయ్' (మరుగుజ్జు వృక్షం) ఆమె దృష్టిని ఆకర్షించింది. ఒక మహావృక్షాన్ని రెండు అడుగుల ఎత్తుకు కుదించినట్లున్న ఆ మొక్క చాలా విచిత్రంగా కనిపించింది. రీటా మనస్తత్వం కూడా ఈ మరుగుజ్జు వృక్షం లాంటిదే అనుకుంది.


***

"అమ్మ వచ్చింది... అమ్మమ్మ వచ్చింది" అంటూ మమత కూతురు కొడుకు బుజ్జి, బాబి పరిగెత్తుకుంటూ రిక్షా దగ్గరకు వచ్చారు.

"బాగున్నారా అత్తయ్యగారూ! మీరు ఇక్కడికి వచ్చి నాలుగేళ్లయ్యిందనుకుంటా. ఏమైనా, మీరు మా ఇంటికి వచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది" అన్నాడు పెద్దల్లుడు సుబ్బారావు.

అంజమ్మ మనసు సంతోషంతో నిండిపోయింది. ఆ మాత్రం ప్రేమతో పలకరించే దిక్కులేని బ్రతుకయింది ఆమెది. మనిషికి స్వేచ్ఛ, ఇతరులనుంచి తగిన గౌరవం, అభిమానం దొరికనపుడు జీవితం వృథా... శూన్యం.

అప్పటినుంచి మమత తల్లిని కంటికిరెప్పలా చూసుకుంటోంది. వేళకు భోజనం, మందులు ఇవ్వడం, ఉదయం సాయంత్రం తప్పకుండా కొంతసమయం తల్లితో కాలక్షేపం చేయడం, ఆమెకు ఇష్టమైన ఆనిమల్ ప్లానెట్, అన్నదాత, రైతుమిత్రవంటి టి.వి. కార్యక్రమాలు చూపించడం... ఇలా ఆమె ఆసక్తినిబట్టి చానల్స్ మార్చడం, ఇంటికి ఎవరైనా వస్తే వారికి తల్లిని పరిచయం చేయడం, అప్పుడప్పుడు బయటకి తీసుకెళ్లడం వగైరా పనులు చేస్తోంది.



సుబ్బారావు కూడా రోజూ అత్తగారితో పది నిమిషాలైనా మాట్లాడకుండా ఉండడు. సుబ్బారావుకి పెళ్లయినపుడు అంటే పదేళ్లక్రితం అయిదెకరాలుంటే ఇప్పుడు మరో పదెకరాలు కొన్నాడు. నూర్పిడి మెషిన్ కూడా కొన్నాడు. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు పాటిస్తూ క్రమశిక్షణతో పనిచేయడంవల్ల అతనికి సిరి ఉరుకులు పరుగులతో వచ్చి పడుతోంది.

వారుండేది గ్రామమే అయినా అది జాతీయ రహదారిలో పట్టణానికి పదికిలోమీటర్ల దూరంలో ఉండడంతో

## హీరోయిన్ కావాలనుకోవటం లేదు!

ఐటమ్ గర్ల్‌గానే తనకు బావుందంటూందిట, నటి అయిన మోడల్ యానాగుప్త. అందువల్లే సినిమాల్లో చేసే అవకాశాలొచ్చినప్పటికీ, వాటిని తిరస్కరించటానికి ఏ మాత్రం తటపటాయించటం లేదట. "నాలో హీరోయిన్ లక్షణాలేవీ లేవు. పైగా భాషాసమస్యొటి వుంది. హిందీ మాట్లాడటం రాదు. శిక్షణ తీసుకున్నప్పటికీ ఫెయిలయ్యాను. డాన్సులు చేయటం భలేగా వుంటుంది కనుకనే ఐటమ్ గర్ల్‌గానే వుండిపోదా మనుకుంటున్నాను" అంటున్న యాన, సునీల్ శెట్టి చేస్తున్న 'రక్త్'తో పాటు, మరో నాలుగుచిత్రాల్లో ఐటమ్ డాన్సులు చేస్తున్నదిట. ఇదేమిటబ్బా?

అన్ని సదుపాయాలూ ఉన్నాయి. దేశంలో మామూలుగా కనబడే చౌకబారు రాజకీయాలు, ఇరుకు మనస్తత్వాలు అక్కడ కనబడవు. పిల్లలు రోజూ కాన్వెంట్నుంచి వేన్‌లో ఇంటికి రాగానే అమ్మమ్మతో కబుర్లు చెబుతారు.

"అమ్మమ్మా... మరీ... ఈరోజు మా స్కూల్‌కి మెజీషియన్ వచ్చాడు. అబ్బ! ఎన్ని మాజిక్‌లు చేశాడో తెలుసా? పది రూపాయల కాగితాన్ని చింపి మళ్లీ అతికించాడు" అంది బుజ్జి పెద్ద కళ్లతో ఆశ్చర్యంగా చూస్తూ.

"అమ్మమ్మ! నాకేమో ఇంగ్లీషులో ఎనభై మార్కులు వచ్చాయి. ఇదిగో చూడు" అంటూ బుజ్జికేసి చూస్తున్న అంజమ్మ ముఖాన్ని తనవైపుకి తిప్పుకుంటూ అన్నాడు బాబి.

"నాకు లెక్కల్లో తొంభై మార్కులు వచ్చాయి అమ్మమ్మా. మా టీచర్ వెరిగుడ్ అంది నన్ను" అంది అయిదవ తరగతి చదువుతున్న బుజ్జి.

ఇలా వారి ముద్దుమాటలు అంజమ్మ సొంతమయ్యాయి.

రీటాగాని, ఆమె భర్తగానీ పిల్లలు తన దగ్గరకు రాగానే వెనక్కి పిలిచేవారు.

మారిన వాతావరణంవల్ల అంజమ్మలో నైరాశ్యం, అనారోగ్యం, అశాంతి క్రమంగా తగ్గిపోయాయి. ముఖంలో కళ, నవ్వు కనిపిస్తున్నాయి. మనసు సేదతీరింది.

జరిగిన మార్పు ఆశాజనకంగా ఉన్నా, అంతర్గతంగా ఆవిడలో ఒకవిధమైన సిగ్గు, మనసును కలుక్కుమంటూ బాధ పెడుతోంది. నల్లగా చదువులో చురుకుదనంలేని మమతని నిర్లక్ష్యంగానూ, అందంగా, తెలివిగా ఉండే చిన్న కూతురు రీటాని ఎంతో ముద్దుగా క్రమశిక్షణగా పెంచింది. పెద్ద మొత్తంలో సొమ్ము ఖర్చుచేసి పెద్ద చదువులు చెప్పించింది. అందుకు తగినట్లుగా రీటా కూడా బ్యాంక్ ఆఫీసర్ ఉద్యోగం సంపాదించింది. మరో బ్యాంక్ ఆఫీసర్‌ని పెళ్లాడింది. అందుకు విరుద్ధంగా మమత పరిస్థితి ఉంది. పెద్దకూతురు వెనకబాటుతనాన్ని గమనించి కూడా తల్లి ఎందుకో పట్టించుకోలేదు. చదవలేనంటే బడి మానెయ్యమంది. కూతురితో ఇంటిపనులు చేయించుకుంటూ తన శ్రమ తగ్గించుకుంది. పెళ్లీడు వచ్చిన తరువాత కూతుర్ని చూసి కట్నం లేకుండా చేసుకుంటానన్న సుబ్బారావు తల్లిదండ్రులకి ఏ మాత్రం సంకోచం లేకుండా,



## సినిమా రూపం దాలుస్తున్న నాటకం

గతంలో 'గుడ్డీ' చిత్రంతో కొత్త ట్రెండ్ ప్రవేశపెట్టిన మేటి నటీమణి జయాబచ్చన్ నటించిన హిట్ నాటకం 'మా రిటైర్ హోతీ హై.' దీనికున్న ప్రజాదరణను పురస్కరించుకుని సినిమాగా తీయబోతున్నారు. దీనికి మూలం 'బా రిటైర్ థాయ్ ఛే' అనే మరాఠీ నాటకం. కానీ, మనకు దశాబ్దం క్రితమే దాసరి దర్శకత్వంలో 'అమ్మ రాజీనామా' వచ్చేసింది. శారద ముఖ్యపాత్ర వహించిన ఈ సినిమా సూపర్ హిట్టయింది కూడా. అయినా ఇంత మంచి నాటకాన్ని సినిమా తీసేందుకు, బాలీవుడ్ వారు ఇంతాలస్యం చేశారెందుకో?

కూతుర్ని కూడా అడగకుండా మాట ఇచ్చేసింది. పెళ్లి జరిగిపోయింది.

తరువాత అంజమ్మకి పతీ వియోగం జరగటంతో రీటా తల్లిని తీసుకెళ్లింది. ప్రేమతో తీసుకెళ్లిందని తను ఇంతకాలం అనుకుంది. అది నిజంకాదని ఇప్పుడు తెలుస్తోంది. పిల్లల్ని చూడటం, వంటపని, ఇల్లు సర్దడం వగైరా పనులన్నీ అంజమ్మ చేసేది. ఇప్పుడు పిల్లలు కాస్త పెద్దవారవడం, అంజమ్మకి ఆరోగ్యం సరిగా లేకపోవడం, చేసిన పనులు పిల్లలకి నచ్చకపోవడం వంటి కారణాలవల్ల క్రమంగా వారికి భారంగా మారింది. నిర్లక్ష్యంగా చూడబడ్డ మమతకి ఇప్పుడు సర్వస్వం అయింది.

చిన్నప్పుడు మమత, రీటా పోట్లాడుకుంటే తల్లి, మమతదే తప్పు అన్నట్లు మాట్లాడేది.

ఒకసారి రీటా, మమతని గట్టిగా కొరకటంతో మమత తల్లికి ఫిర్యాదు చేసింది. కూతురు చెప్పేది వినిపించుకోకుండా తల్లి మమతని గట్టిగా చివాట్లు పెట్టటంతో ఆమె చిన్నమనసు ఆక్రోశించింది. రీటా ఎటువంటి సంకోచం లేకుండా గట్టిగా కొరకడం, గిల్లడం, చేతిలో ఏ వస్తువు వుంటే ఆ వస్తువుతో గట్టిగా కొట్టడం లాంటివి చేయగలిగేది. మమత అలాంటిపనులు చేయలేకపోవడం వల్ల చెల్లెలితో వేగలేకపోయేది. సున్నితమైన మనస్సుతో ప్రతిఘటన చేయలేక తల్లికి ఫిర్యాదు చేసేది.

రీటాకు ఆడింది ఆటగా, పాడింది పాటగా ఉండేది. మమతకు అడుగడుగునా అదుపాజ్ఞలే. మరోసారి ఇద్దరూ తగాదా పడ్డారు. మమత తప్పులేకపోయినా రీటా, నాపరాయి ముక్కతో మమత భుజం మీద గట్టిగా కొట్టింది. తల్లిదండ్రులకి చెప్పలేదు. మరునాడు భుజం వాచి చేయి కదపలేకపోవడంతో అంజమ్మ విషయం తెలుసుకుంది. కాని యథాప్రకారం మమతకే చివాట్లు పడ్డాయి.

మరోసారి అంజమ్మ, భర్తతో చెప్పి పిల్లలిద్దరికీ బట్టలు కొనిపించింది. రీటాకు ఫ్యాంటు, షర్టు అయితే మమతకి మామూలు గౌను.

"నాకు ఫ్యాంటూ, షర్టు కావాలి నాన్నా" అంది మమత ఆశగా షాపులోని బొమ్మలకున్న బట్టల్ని చూసి.

"నీకు అంత షోకు ఎందుకే? అది పెద్ద వాళ్ల కాన్వెంట్‌లో చదువుతోంది. ధనవంతుల పిల్లల బర్త్‌డేలకి వెళుతూంటుంది. నీకు చదువు ఎలాగూ రాదు. దీంతో సరిపెట్టుకో. అన్నిట్లోనూ దాంతో పోటీకి సిద్ధమవుతావు" విసుక్కుంది అంజమ్మ.

షాపులో వేలాడుతున్న అందమైన పాంట్, షర్టుల కేసి చూస్తూ, కుక్కిన పేనులా ఊరుకుంది గానీ ఇంటికి వచ్చిన తరువాత తనలోని ఆక్రోశాన్ని వెళ్లగక్కింది.

"మీరు దాన్ని ఒక్కదాన్నే కన్నారా? నన్ను చాకిరి చేయించుకోవడానికి ఎక్కడైనా కొన్నారా?" అని గట్టిగా అరిచింది.

ఎప్పుడూ అలా మాట్లాడని మమత అలా అనేసరికి ఆశ్చర్యపోయారు తల్లి దండ్రులు.

తల్లి ముందుకు వచ్చి నెత్తిమీద ఒక మొట్టికాయ వడ్డించి, "రీటా అంటే రాకెట్ లాంటిదే, నీకు లాగా ఎద్దులబండి కాదు. అది రేపు పెద్ద పెద్ద చదువులు చదివి, పెద్ద ఆఫీసర్‌ని చేసుకుంటుంది. మాకు పెద్దపేరు తెస్తుంది. తెలుసా?" అంది.

తండ్రి మాత్రం మమత పరిస్థితికి జాలిపడ్డాడు.

"పోనీలేమ్మా! నీకు కూడా పాంట్, షర్ట్ కొనిస్తాలే రేపు, బాధపడకు" అని లాలించాడు.

ఆ మాత్రం చల్లనిమాటకు మమత సేద

తీరింది. తల్లి, చెల్లెలు ఏమీ మాట్లాడలేదు.

ఇలాంటి సంఘటనలు ఎన్నో.

ఇప్పుడు ఇవన్నీ ఆలోచిస్తున్న అంజమ్మకు మమతని చూస్తుంటే సిగ్గు కలగకుండా ఉంటుందా?

పేరుతెస్తుంది, ప్రేమగా చూస్తుంది అనుకున్న రీటా, తనని సేవలు చేసే యంత్రంగానే చూసింది. సేవలు చేసే మమతని తనూ ఆనాడు యంత్రంగానే చూసింది. ఈనాడు మమత లేకుంటే తన పరిస్థితి ఏమిటి? తనని హోమ్ ఫర్ ఓల్డ్‌లో వేసేవారా? అలా వేస్తే నెలకి రెండువేలు కట్టాలి కదా! అలా చేర్పించి ఐదారు నెలలు కట్టి మానివేసేవారేమో!

ఆమె ఆలోచనలకు అడ్డుకట్ట వేస్తూ మమత టీ తీసుకువచ్చింది.

"అమ్మాయ్ మమతా!" ఆప్యాయంగా పిలిచింది.

"ఏమిటమ్మా!" అంది టీ అందించి ఆమె ప్రక్కనే కూర్చుంటూ.

"మీ నాన్నగారు పోయేముందు నాపేర యాభైవేలు పోస్టాఫీసులో వేసారమ్మా. ఈ సంగతి రీటాకు తెలియదు. మీ నాన్న పోయిన తరువాత ఆయన ఆఫీసునుండి లక్షవరకూ వస్తే బ్యాంకులో వేశాను. అందులో సగం వరకు రీటా వాడేసుకుంది. మిగిలిన మొత్తం నీపేర మారుస్తాను."

"వద్దమ్మా! నాకెందుకు డబ్బు? నాకు ఏది కావాలన్నా ఆయన తెచ్చిస్తారు. అయినా ఆ డబ్బుమీద రీటా ఆశలు పెట్టుకుందాయె! ఆ డబ్బుకోసమే నేను నిన్ను తీసుకువచ్చానని అంటుందేమో!" అనుమానంగా అంది.

"అంత స్వార్థంగా, కఠినంగా ఉన్నదానికి నాకు ఎలా ఇవ్వబుద్ధి అవుతుంది తల్లీ! తప్పుచేసిన వారిని శిక్షించాల్సిందిపోయి, క్షమించి వదిలివేసే మెతక మనస్తత్వం మనదేశంలో ఎక్కువగా వుంది. అందుకే ఇప్పుడు ఈ దేశం అవినీతిలో అగ్రస్థానంలోనూ, అభివృద్ధిలో అథమస్థానంలోనూ ఉంది."

మమత ఏమీ మాట్లాడకుండా ఊరుకుంది.

"ఈ విషయంలో నాకు అడ్డుచెప్పకు మమతా! బుద్ధి సరిగా పనిచేయక మేము నీకు అన్యాయం చేశాము. తప్పు సరిదిద్దుకోనీ."

"అలా అనకమ్మా! చిన్నతనంలో తెలియక నేను చెల్లెలి మీద అసూయపడ్డాను. అదంతా బాల్యం. దైవబలం వల్ల ఆయనకి వ్యవసాయంలో బాగా కలసివస్తోంది. రీటా లాగా మాకు హోదాలు, దర్జాలు లేకపోయినా మాకు డబ్బుకు లోటు లేదు. దేనికీ కరువు లేదు. నీ డబ్బు నీ దగ్గరే వుండనీ. ఎవరికైనా సొంతడబ్బు కొంతయినా బ్యాంక్‌లో పర్మినెంట్‌గా ఉండాలని మీ అల్లుడు ఎప్పుడూ అంటుంటారు. నాపేర, పిల్లల పేర తలొక లక్షా బ్యాంక్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ వేశారు. మనస్ఫూర్తిగా చెబుతున్నాను- మన మధ్య ప్రేమాభిమానాలు తప్ప ఆర్థిక సంబంధాలు ఉండకూడదమ్మా. నిన్ను ఈ ఇంట్లో మాతోపాటు ఉంటావని తీసుకువచ్చాను. నీవు మాకు భారం కాదు. నువ్వు ఈ ఇంట్లో మెంబరువు" ప్రేమగా చూస్తూ అంది మమత.

అశ్రునయనాలతో కూతుర్ని చూస్తుండిపోయింది అంజమ్మ. ■

